


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 22 సెప్టెంబర్ 2025 పేజీలు 10


### ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిన

# చెత్త సమస్య

## వీధిదీపాలు వెలగని దుస్థితి!



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బల్కంపేట డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాల సమీప వాసులు సమస్యలతో సతమతమవుతున్నారు. మూడు నెలలుగా వీధిదీపాలు వెలగకపో వడం వల్ల రాత్రివేళల్లో భయాందోళనలు పెరుగుతున్నాయి. అంతేకాకుండా, నిత్యం చెత్తను రోడ్డుపై పడేయడం, దుర్వాసన వెదజల్లడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ ఎల్లమ్మ గుడికి వచ్చే భక్తులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై అక్రమంగా వాహనాలను పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యలపై స్థానికులు పలుమార్లు %+ఎవీజ% అధికా రులకు, ట్రాఫిక్ పోలీస్ కు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్ప టికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి వీధిదీపాలను సరిచేయాలని, చెత్త సమస్యను పరిష్కరి ంచాలని, అక్రమ పార్కింగ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలి ంగంపల్లి డివిజన్ బాపూ నగర్, గోపిన గర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసుల తో కలిసి సీసీ రోడ్డు పనులను, పలు సమస్య లపై ఆది వారం కార్పొరేటర్ రాగం నాగే ందర్ యాదవ్ పాదయాత్ర చేపట్టి పరిశీలించారు మిగతా 2లో

### రవీంద్రభారతిలో ....

# బతుకమ్మ వేడుకలు

- ఎంగిలి పూల బతుకమ్మకు పూజ చేసి వేడుకలు ప్రారంభించిన సాంస్కృతిక శాఖ సిబ్బంది..
- బతుకమ్మ ఆడుతూ సందడి చేసిన మహిళలు.. కళాకారులు..



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 21: ప్రతిష్టాత్మక రవీంద్రభారతిలో బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, సాంస్కృతిక ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వైభవంగా ఆరంభించారు.రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆడపిల్లలు, మహిళలు సాంప్రదాయ వేషధారణలో తెచ్చి పాటలు పాడుతూ నృత్యాలతో వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. కార్యక్రమానికి హాజరైన కళాకారులు, ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక ప్రముఖులు బతుకమ్మ చుట్టూ చేరి ఆడబిడ్డలతో కలసి పూల పండుగలో భాగమయ్యారు.వేదికపై తెలంగాణ జానపద కళాకారుల ప్రదర్శనలు, బతుకమ్మ గేయాలతో అలరించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మిగతా 2లో

### కబ్జాదారుల ధన దాహానికి

# నిరుపేదలే బలయ్యారు



కొంపల్లి మేజర్ న్యూస్ : కబ్జాదారుల ధన దాహానికి నిరుపేదలే బలయ్యారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ గాజులరామారంలో సర్వే నెంబర్ 307లో గల గవర్నమెంట్ స్థలములో నిర్మాణా లను కూల్చి వేయ దానికి హైడ్రా అధికారులు బుల్డోజర్ యాక్షన్ చేపట్టారు. అక్కడ నివసించే వారు పేద ప్రజలు కావడం వల్ల నివాసం ఉన్న ఇల్లు కూల్చడం వల్ల ఇప్పుడు ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో పడ్డారు. స్థానికులు మాట్లాడుతూ మాకు ఎలాంటి నోటీసులు గాని, ముందస్తు సమాచారం లేకుండా కూల్చి కూల్చివేతలు మొదలు పెట్టారన్నారు. ఇదివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేది కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలు ఉంటున్న ఇళ్లను కులగొట్టి ఎలాంటి నీడ లేకుండా చేస్తుందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్ముకుని ఓటేసినందుకు తగిన ప్రతిఫలం అందిస్తుందని, బడా బబులు కబ్జా చేసిన పట్టించుకోని ప్రభుత్వం పేదల గుడిసెలను కూలగొట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కూలి నాలి చేసుకుని జీవనం సాగిస్తున్న మా బతుకులను హైడ్రా వచ్చి ఆగం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ పండగ పూట ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని రోడ్డుపాలు చేసిందని మహిళలు దుఃఖంలో మునిగిపోయారు.

# రవీంద్రభారతిలో ....బతుకమ్మ వేడుకలు





**మొదటి పేజి తరువాయి** :మహిళలు తమ బతుకమ్మలతో పాల్గొని ఈ పండుగకు విశిష్టతను చేకూర్చారు.సాంస్కృతిక శాఖ అధికారులు మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. రాబోయే 10 రోజుల పాటు రవీంద్రభారతిలో ప్రతిరోజు బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.హైదరాబాద్ నలుమూలల నుండి వచ్చిన ప్రజలు ఈ వేడుకలో పాల్గొని ఆనందం పంచుకున్నారని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లక్కరాజు నిర్మల, భాషా సాంస్కృతిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునందన్, ఫీల్డ్ ఆఫీసర్ పి.నర్సింహులు, సూపరింటెండెంట్ కె. ప్రసాద్ బాబు, జే. శ్రీనివాస్, హేమలత, సరోజినీ, భక్త రామదాసు సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సరిత, లతో పాటు భాషా సాంస్కృతిక శాఖ, రవీంద్రభారతి, సంగీత కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని పెట్రోల్ పోలీసు వాహనాలకు-పోలీస్ స్టేషన్ వాహనాలమీద ఉన్న పాత పోలీస్ స్టిక్కర్లను తొలగించి కొత్త స్టిక్కర్ల అమర్చివేత-సి.పి. సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలమేరకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆదివారం హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన అన్ని పెట్రోల్ వాహనాలు,పోలీస్ స్టేషన్ల వాహనాలపై ఉన్న పాత పోలీస్ స్టిక్కర్లను తొలగించి,వాటి స్థానంలో కొత్త స్టిక్కర్లను అమర్చే కార్యక్రమానికి ఆదివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ శ్రీకారంచుట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూ. 1.6కోట్ల వ్యయంతో పాత స్టిక్కర్లను తొలగించడం, వాహనాలకు మెషిన్ పాలిషింగ్, బంపర్లు,డోర్లు,ప్యానెళ్లపై డెంటింగ్, పెయింటింగ్,ఇంజిన్ రిపేర్లు, అంతర్గత హార్డ్‌వేర్ పనులు చేపట్టి,పోలీస్ వాహనాలను పూర్తి స్థాయిలో మంచి కండిషన్‌లో ఉండేలా తగిన చర్యలు తీసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. జంట నగరాల్లో 134 పెట్రోల్ వాహనాలను పూర్తి స్థాయిలో వాహనాలను సక్రమంగా పూర్తిచేసి,పేట్లబుర్జులోని సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ అధికారులు వాటిని మళ్ళీ వినియోగంలోకి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ వాహనాలు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నిరోధం,అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన ,పోలీస్ బలగాల పనితీరులో పటిష్టతను పెంచేడంలో ఈ వాహనాలను ఎంతో కీలక పాత్రను పోషిస్తాయన్నారు. హైదరాబాద్ నగర పోలీస్ పరిధిలోని ఇతర వాహనాలు,ట్రాఫిక్ ఏ.సి.పి. వాహనాలు,ఇన్‌స్పెక్టర్ వాహనాలు,పైలట్ వాహనాయేగాక ఇంటర్‌సెప్టర్ వాహనాలు రాబోయే రోజుల్ల ఈ ప్రక్రియను పూర్తిచేసుకుని,పూర్తి స్థాయిలో వినియోగించేందుకు సర్వంసిద్ధంచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వాహనాల డ్రైవర్లకు,వాటిని శుభ్రంగా ,సక్రమస్థితిలో ఉంచేవిధంగా స్పష్టమైన మార్గదర్శకాలు అందజేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఏ.ఆర్. డి.సి.పి., హెడ్ క్వార్టర్స్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.




# శిల్పారామంలో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

## అలరించిన నృత్య ప్రదర్శనలు







మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టంకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు ఆదివారం శిల్పారామం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులతో,గునుగు, చామంతి, బంతి, గుమ్మడి, తంగేడు తదితర తొమ్మిది రకాల పూలతో ఆద్యంతం తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన బతుకమ్మ సంబరాలు సాగాయి. బతుకమ్మను అందంగా పేర్చి మహిళలు,పిల్లలు ఆడిపాడారు. దసరా ఉత్సవాలు, సారీస్ ఆఫ్ ఇండియా మేళ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కథక్ కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. అర్చన మిశ్రా శిష్య బృందం కథక్ నృత్యం లో గణేష్ వందన, గురు వందన, కృష్ణ వందన, తీన్ తాల్, రాస్ రచట, తరణ, సర్గం, చతురంగ్ అంశాలు స్వాతి, జాహ్నవి, సంచి, నిహారిక, మీతు, అధిర, రుచిత, ధ్రువ, ఆనందిని, శ్రీకా, సర్వాణి, ఆకాంక్ష, సంజన, లిప్సిత, సౌందర్య, మొదలైన వారు ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం లో సౌందర్య కౌశిక్ తన శిష్య బృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శన బొమ్మ బొమ్మ త, శరణం భావ, జయ జయ స్వామి, చక్కని తల్లికి, అలరులు కురియగా, జయ జయ వైష్ణవి, అయిగిరి నందిని అంశాలు శ్రేష్ఠ, సుమనా, లాస్య, ప్రవర్ధ, మాన్విత, అరుచి, సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సందర్శకులతో ఆడుకున్నారు.

## శంకరమఠంలో వైభవంగా ప్రారంభమైన శ్రీ శారదా శరన్నవరాత్రి మహెూత్సవాలు



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంట లోని శంకరమఠంలో ఆదివారం శ్రీ శారదా శరన్నవరాత్రి మహెూత్సవాలు శారదాంబ మూలవిరాట్‌కు మహాభిషేకం కార్యక్రమంతో వైభవంగా ప్రారంభ మయ్యాయి. అనంతరం శారదాంబ భక్తులకు జగత్ ప్రసూతిక రూపంలో దర్శనమిచ్చారు. మఠం ప్రాంగణంలో జగద్గురు శ్రీ చంద్రశేఖర భారతీ మహాస్వామి ఆరాధన కార్యక్రమాని అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. సంప్రదాయబద్ధంగా గురు పాదుకా పూజ నిర్వహించారు. సాయంత్రం కర్ణాటక గాత్ర కచేరీ వినసొంపుగా కొనసాగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# బతుకమ్మ !



తెలంగాణ తల్లి( ఉద్యమ)రూప శిల్పి (తెలుగు విశ్వ విద్యాలయం) బైరోజు వెంకట రమణా చారి( బీ వీ ఆర్ చారి) బతుకమ్మ వేడుకల సందర్భంగా వేసిన అపురూపం చిత్రం!!
**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం

**మొదటి పేజి తరువాయి** :అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు.మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానిక వాసులు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్ లో ఆదేశించారు. డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్, సతీష్, రమేష్, అక్షయ్, ఖలీం, షైక్ రబ్బానీ, షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగ : జలగం నవ్యశ్రీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే బతుకమ్మ పండగ అని జలగం నవ్య శ్రీ అన్నారు. ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవ్య శ్రీ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటపాటలతో రాష్ట్రమంత పండుగల జరుపుకుంటారని తెలిపారు.

# ఐహెచ్ఎంలో యువ ప్రతిభకు సత్కారం





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ హైదరాబాద్ (ఐహెచ్ఎం) 4వ సీజన్ బడ్డింగ్ ఈవెంట్స్ నిర్వహించింది. ఇందులో నేషనల్ బడ్డింగ్ ప్రొఫెషనల్ కాంపిటీషన్ (మేనేజర్), నేషనల్ బడ్డింగ్ చెఫ్ పోటీలు ఉన్నాయి. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఇనిస్టిట్యూట్ దేశంలో మూడో అత్యుత్తమ విద్యా సంస్థగా గుర్తింపు పొందింది. నాలుగు రోజులు సాగిన ఈ కార్యక్రమం ఈ రోజు ముగిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐహెచ్ఎం, ఎస్హెచ్ఎం, ప్రైవేట్ హాస్పిటాలిటీ ఇనిస్టిట్యూట్స్ నుంచి వచ్చిన 8 జట్లు బడ్డింగ్ ప్రొఫెషనల్ కాంపిటీషన్‌లో, 13 జట్లు బడ్డింగ్ చెఫ్ కాంపిటీషన్‌లో పాల్గొన్నాయి. ఈ ఉత్సవంలో ఐహెచ్ఎం హైదరాబాద్ మాజీ విద్యార్థి, కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా డైరెక్టర్, ప్రిన్సిపాల్ చెఫ్ సుధాకర్ ఎన్ రావు, తాజ్ డెక్కన్ ఫుడ్, బేవరేజ్ మేనేజర్ అనిర్బన్ కుండు, ఐహెచ్ఎం హైదరాబాదు ప్రిన్సిపాల్, మెంబర్ సెక్రటరీ సంజయ్ ఠాకూర్, ఐహెచ్ఎం హైదరాబాదు హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ రచనా అగాశే, పునీత్ రజ్దాన్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు





హయత్ నగర్, మేజర్ న్యూస్‌ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఆదివారం బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. పెత్తర అమావాస్య సందర్భంగా పలువురు ఇండ్లల్లో పెద్దల బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలంతా పూలతో పేర్చిన బతుకమ్మలను సిద్ధం చేసి చౌరస్తాలు, కమిటీ గ్రౌండ్లలో ఉంచి ఆడిపాడారు. పలుచోట్ల బతుకమ్మ వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

## పూలనే అమ్మవారిగా భావించి పూజించే పండుగ బతుకమ్మ : ఎర్రబెల్లి రజనీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రకృతే పరమాత్మ అని తలుస్తూ పూలనే అమ్మవారిగా భావించి పూజించే పండుగ బతుకమ్మ అని ఎర్రబెల్లి రజనీ అన్నారు. ఆదివారం 124 డివిజన్ లోని శిల్పా బృందావనం కాలనీలో ఎర్రబెల్లి రజనీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను తెలంగాణ నేలపై శతాబ్ధాలుగా జరుపుకుంటున్నారని అన్నారు. తెలంగాణాలో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ సంబరాలు జరుపుకుంటారు. ఈ వేడుకల్లో మాధవి, పద్మ, సౌజన్య, షాలిని, వినీలా, సరస్వతి, మైథిలి, రాధిక, బేబీ ఆయిషి, దివిషా, అర్చన, తదితరులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో ఎంగిలి పూల బతుకమ్మ జరుపుకున్నారు.

# శర్మిష్ఠా షెనాయ్ 'క్యాండిల్ ఇన్ ది విండ్' పుస్తకం ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రముఖ ట్రూ క్రైమ్ రచయిత, విక్రమ్ రాణా మిస్టరీ సిరీస్ రచయిత శర్మిష్టా షెనాయ్ తాజా పుస్తకం 'క్యాండిల్ ఇన్ ది విండ్స్' పుస్తకాన్ని మాధాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో %ు% ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డిజి %ు% డైరెక్టర్ శిఖా గోయెల్ ఆవిష్కరించారు. మహిళలపై జరిగిన నేరాలను పోలీసు కేస్ ఫైల్స్ ఆధారంగా సమగ్రంగా వివరించారు. ఈ 'క్యాండిల్ ఇన్ ది విండ్' పుస్తకంలో ఐదు నిజ జీవిత కథలు కలవు. ఈ పుస్తకంలో మహిళలపై జరిగిన నేరాలు, మానసిక, సమాజం, వ్యవస్థల వైఫల్యాలు స్పష్టంగా ప్రతిబింబించబడ్డాయి. ఇందులోని ఐదు హృదయాన్ని కదిలించే కథలు ఉన్నాయి. అవి.. ది కిడ్నాపింగ్ ఆఫ్ బేబీ ఇషిత – మాతృ హృదయం ఎలా నేరానికి దారి తీసిందో వివరిస్తుంది. ఇన్నోసెన్స్ రాబ్డ్ – బాలలపై లైంగిక దాడి, కుటుంబం చేసిన న్యాయ పోరాటం ఉంది. అన్‌రిక్వైటెడ్ లవ్ – అబద్ధపు ప్రేమ, కోర్టు గదిలో నడిచే థ్రిల్లర్ ఇది. ఇన్ ది నేమ్ ఆఫ్ ది చిల్డ్రన్ – రక్షించాల్సిన సంస్థలే నిరాధార బాలికలను ఎలా మోసం చేశాయో చూపిస్తుంది. ఐ విల్ నెవర్ లెట్ యు గో – ఒక టీనేజర్ హత్య, ఆమె తల్లి న్యాయం కోసం చేసిన పోరాటం ఉన్నాయి. ఈ కథలు కేవలం నేరాలనే కాక, వాటి చుట్టూ ఉన్న వ్యవస్థాగత లోపాలు, చట్ట రక్షక యంత్రాంగం, సమాజ పాత్రను కూడా తెలియజేస్తున్నాయి.

ఈ సందర్భంగా శిఖా గోయల్ మాట్లాడుతూ 'కొన్ని సంవత్సరాల క్రితం శర్మిష్ఠా షెనాయ్ మా దగ్గరకు వచ్చారు. కేసుల గురించి రాయాలని ఉందని చెప్పారు. మొదట్లో కొంచెం సందేహపడ్డాను, ఎందుకంటే, అవి మహిళలు, పిల్లలతో సంబంధం ఉన్న కేసులు. ఇటువంటి విషయాలలో చాలా జాగ్రత్తగా ఉంటాం. పేర్లు బయట పెట్టకూడదన్న చట్టపరమైన అంశాలు ఉన్నాయి. ఈ సంఘటనలు వ్యక్తిగత జీవితానికి చాలా దగ్గరగా ఉంటాయి. ఈ విషయాలు బయట వ్యక్తితో పంచుకోవడం అంత సౌకర్యంగా అనిపించలేదు. అయితే, ఆమెతో కొన్ని సార్లు మాట్లాడిన తర్వాత, ఆమె ఉద్దేశ్యం మంచిదని అనిపించింది. ఈ కథలను బయటకు తీసుకువచ్చి వాటికి ప్రాణం పోస్తే, అది ఒక పెద్ద ప్రయోజనానికి ఉపయోగపడవచ్చని అనిపించిందని' చెప్పారు. మీడియాలో క్రైమ్ స్టోరీస్ చదివినా, చూసినా ఒక రకమైన భావం ఉంటుందన్నారు. కానీ, ఈ కథలు సున్నితమైన రీతిలో బయట పడితే సమాజానికి ఒక అవగాహన కలిగే అవకాశం ఉందన్నారు. శర్మిష్ఠాకు ఆ సున్నితమైన అంశాలను అర్థం చేసుకునే శక్తి ఉందని గమనించానన్నారు. ఆమె వాటిని సంచలనాత్మకంగా కాకుండా, బాధితుల భావోద్వేగాలను కాపాడే రీతిలో రాయగలరని విశ్వసించానన్నారు.

# 18 సంవత్సరాల బాలుడికి కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో క్లిష్టమైన స్కోలియోసిస్ ఆపరేషన్ విజయవంతం

## 120 డిగ్రీల స్పైన్ డిఫార్మిటీని 6 గంటల శస్త్రచికిత్సతో సరిచేశాం - డాక్టర్ హిమాన్షు ప్రసాద్, డాక్టర్ ఆంజనేయులు రెడ్డి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కంజనైటిస్ స్కోలియోసిస్తో బాధపడుతున్న 18 సంవత్సరాల బాలుడికి కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో స్పైన్ సర్జన్లు వెన్నెముక డిఫార్మిటి ఒమేగా కర్వ్ 120 డిగ్రీలు ఉన్న దాన్ని చాలెంజింగ్ కేస్ గా తీసుకొని హాస్పిటల్లోని స్పైన్ నావిగేషన్, అల్ట్రాసోనిక్ బోన్స్కల్పేల్ మరియు ఇన్ట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ వంటి అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బాలుడికి "కైపో స్కోలియోసిస్ డిఫార్మిటి కరక్షన్ అండ్ ఫ్యూజన్" శస్త్రచికిత్సను నిర్వహించి ఇంప్లాంట్స్ అమర్చి విజయవంతంగా పూర్తిచేశామని, ఈ శస్త్రచికిత్స చేసేందుకు 6 గంటల సమయం పట్టిందని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ స్పైన్ సర్జన్లు డాక్టర్ హిమాన్షు ప్రసాద్, డాక్టర్ ఆంజనేయులు రెడ్డిలు తెలిపారు.

18 సంవత్సరాల బాలుడికి పుట్టుకతోనే స్కోలియోసిస్ కారణంగా వెన్నెముకలో సమస్య తలెత్తింది. వయస్సు పెరగుతున్న కొద్ది సమస్య తీవ్రత పెరుగుతుండటంతో శరీర ఆకృతి ఒక వైపుకు వంగిపోవడం ప్రారంభమైంది. దీంతో బాలుడి తల్లిదండ్రులు కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ బేగంపేటలోని స్పైన్ సర్జన్లు డాక్టర్ హిమాన్షు ప్రసాద్ ను సంప్రదించారు. స్పైన్ కర్వ్ నార్మల్ కన్నా ఎక్కువగా 120 ఢిగ్రీలు ఉండటంతో శస్త్రచికిత్స ద్వారా సరిచేయవచ్చని నిర్ణయించారు. డాక్టర్ హిమాన్షు ప్రసాద్, డాక్టర్ ఆంజనేయులు రెడ్డిల ఆధ్వర్యంలో స్పైన్ నావిగేషన్ మరియు అల్ట్రాసోనిక్ బోన్ స్కెల్పేల్ టెక్నాలజీ సాయంతో సుమారు ఆరు గంటల పాటు శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స తరువాత బాలుడు ఆరోగ్యంగా డిశ్చార్జి చేశారు. ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న సెంటర్లలో నిర్వహిస్తేనే మంచి ఫలితాలు ఉంటాయని డాక్టర్ హిమాన్షు ప్రసాద్ తెలిపారు. బాలుడు పూర్తిగా కోలుకోవడానికి 3 నెలల నుంచి 6 నెలల సమయం పడుతుందని, పూర్తిగా కోలుకున్న తరువాత బాలుడు సాధారణ జీవితం గడపవచ్చుని

తెలిపారు.

ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా నిపుణులైన డాక్టర్ల బృందంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశాలు ఉన్నాయని స్పైన్ సర్జన్ డాక్టర్ ఆంజనేయులు రెడ్డి తెలిపారు. ఈ శస్త్రచికిత్స నిర్వహణలో న్యూరో అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ అనాగ్ చక్రవర్తి రోగికి తగిన విధంగా అనస్థీషియా ఇస్తూ శస్త్రచికిత్స విజయవంతమవడానికి తోడ్పాడు నందించారు.



బాలుడు ఆరోగ్యంగా డిశ్చార్జి కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో విజయవంతంగా పూర్తిచేసి మా బాబుకు తిరిగి సాధారణ జీవితం గడిపేలా చేశారని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE: RANGAREDDY DISTRICT AT L.B.NAGAR**
GWOP.NO. 62 OF 2025
BETWEEN:
Vasantpuram Shankar Sharada, Vasatapuram Shankar Samanvitha, Vasantapuram Shankar Sahasrika ...Petitioners
AND
Sub Registrar,Rajendranagar, &All the Concerned ... Respondents
Whereas the Petitioners have filed GWOP No 62/2025against the respondents for appointing Petitioner no 1 as Guardian of Petitioner no 3 and seeking permission of this court to sell the 1/3rd Share of Petitioner No 3 who is a minor in suit schedule property.
SUIT SCHEDULE PROPERTY
ALL THAT RESIDENTIAL FLAT No.42015, in Block No. IV, in SECOND FLOOR, with Super Builtup Area 1400 Sq.Ft, including One Car Parking, together with undivided share of Land admeasuring 25.93 Sq.Yards, or 21.71 Sq.Mtrs, (Out of Total 67282.5 Sq. Yards), in JANAPRIYA UTOPIA, in Survey Nos.2, 193/A, 193/AA, 194/A, 194/AA, 195/1, 195/2, 196/A, 196/AA, 196/E, 197, 198, 203 & 207, situated at Hyderguda Village, Rajendranagar Mandal, Ranga Reddy District, and bounded on (FLAT BOUNDARIES) NORTH : LIFT. SOUTH: FLAT No.42016. EAST : PASSAGE TO STAIRCASE. WEST : OPEN TO SKY. (TOTAL COMPLEX BOUNDARIES) NORTH : Neighbors Land. SOUTH : 60' Wide Road. EAST : Neighbors Land. WEST : Neighbors Land.
Therefore please take notice that the above matter i.e GWOP No: 62/2025 stands posted on 30-10-2025 at 10.30AM for your appearance in the above court.If any body is having any objection they should appear before the above Hon'ble court either in person or through advocate .In default thereof,the matter will be decided ex-parte and on the material available on records.
//BY ORDER OF THE COURT//
SHIV SHANKER TIWARI, S.SRAVANI
ADVOCATES
M/s Manu Legal Solutions
1-30-741, "Sharada Sadan",Shiva Nagar Colony, Kanajiguda, Trimulgherry, Secunderabad. 500 015, Ph: 90300-51007
Counsels for the Petitioner/Plaintiffs

# శాస్త్రి నగర్,హేమావతినగర్‌లో సునీత పర్యటన

## • మీ వెంట మేముంటాం.. ధైర్యంగా ముందుకు సాగండి • సునీతకు డివిజన్ ప్రజల భరోసా



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి సునితా మాగంటి శనివారం సాయంత్రం ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రీనగర్ అలాగే హేమావతినగర్‌లో పాదయాత్ర చేస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్ళి తనను పరిచయం చేసుకుంటు మీ నాయకులు మాగంటి గోపీనాథ్ తనపై పెట్టిన బాధ్యతను నెరవేర్చడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను. మాగంటి గోపీనాథ్‌ను ఎలా ఆదరించారో నాకు అండగా ఉంటు విజయానికి సహకరం అందించాలని స్థానిక ప్రజలను విజ్ఞప్తి చేశారు. మీ భర్త మాగంటి గోపీనాథ్ మా కష్టాలను దూరం చేయడానికి ఎంతో కృషి చేశారు. ఇంత కాలం ఆయన మాకు మేము ఆయనకు తోడుగా ఉంటు మా సమస్యలను తన దృష్టికి వచ్చిన వెంటనే ఆయన తగు చర్యలు తీసుకోవడం మేము ఎన్నటికి మరచిపోలేము. దురదృష్టవశాత్తు భగవంతుడు ఆయనను మాకు దూరం చేసినా మాగంటి గోపీనాథ్ ఆశయసాధనకు మీరు ప్రజా క్షేత్రంలోకి వచ్చారు. మీ వెంట మేముంటాం ధైర్యంగా ముందుకు సాగండి అంటు స్థానిక ప్రజలు సునితా మాగంటికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు అజీం, జావిద్, మహబూబ్, సలీం జావిద్, మహిళా నేతలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహిత్యరత్న "డా.బండారు సుజాతాశేఖర్!!"

## దుబాయిలో బతుకమ్మ సంబరాలు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : దుబాయి వారధి సంస్థ(ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ మహారాష్ట్ర 'ఎఫ్‌టామ్') అధ్యక్షులు గంజి జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి కే.అశోక్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఫేం, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, గాయకురాలు , రచయిత్రి డాక్టర్ బండారు సుజాతా శేఖర్‌ను ఘనంగా సత్కరించారు. "తెలంగాణ సాహిత్యరత్న" అవార్డును డా.బండారు సుజాతాశేఖర్‌కు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు దుబాయి వారధి సంస్థ ప్రతినిధులు..బతుకమ్మ పాటలపై తొలిసారి పరిశోధన చేసిన రచయిత్రి పరిశోధకురాలు బండారు సుజాతాశేఖర్ అని కీర్తించారు. తెలంగాణప్రభుత్వం చే అంతార్జాతీయ మహిళాదినోత్సవంలో బండారు సుజాతాశేఖర్ సత్కరించబడిందని 'వారధి' పేర్కొంది.ప్రపంచంలోని తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలను వ్యాప్తం చేయడం, ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేయడం ' ఎఫ్‌టామ్' లక్ష్యమని అధ్యక్షులు గంజి జగన్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్, కర్ణాటక, ముంబైలో వేడుకలు నిర్వహించడమే గాక దుబాయిలో తొలిసారిగా బతుకమ్మ సంబరాలు ని ర్వ హి స్తు న్నా ర న్నారు.తెలంగాణలో ప్రతిష్టాత్మక అవార్డులు గెలుపొందిన బండారు సుజాతా శేఖర్ దుబాయి వేదికపై



సంస్థ ఇచ్చే అవార్డును స్వీకరించడం తమకు ఆనందంగా ,గర్వకారణ ంగా ఉందని సంస్థ ప్రధానకా ర్యదర్శి కంటె అశోక్ అభినంది ంచారు.దుబాయిలో సైతం బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తు న్న 'ఎఫ్‌టామ్' ను ప్రశంసించారు బండారు సుజాతాశేఖర్ .తనకు అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో బండారు భర్త దాచేపల్లి బుచ్చయ్య శేఖర గుప్త హాజరయ్యారు. ఎస్వీ, కృష్ణ,రాఘవరావు,శివరాజు, రమేశ్‌తో పాటు సంస్థ మహిళాప్రతినిధులు పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలలో మహిళలు ఆడిపాడారు!

# కాలనీ నూతన అధ్యక్షులుగా వి. వేంకట్‌రావు-ప్రధాన కార్యదర్శిగా సామా సురేందర్‌రెడ్డి ఎన్నిక






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌లోని బాలాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఆదివారం ప్రత్యేకంగా ఏన్నికలు జరిగాయి. ఈ ఏన్నికల్లో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా వి. వెంకట్‌రావు ఏన్నికయ్యారు. ఈ ఏన్నికలకు ఏలక్షన్ ఆఫీసర్‌గా రిటైర్డు అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహ్మద్ సలీమ్ వ్యవహరించారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏన్నికల్లో ఏట్టకేలకు వి. వెంకట్‌రావు టీమ్ ఘన విజయం సాధించారు. బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు జరిగిన ఏన్నికల్లో ఏన్నికైన వారి పేర్లను ఏన్నికల అధికారి మహ్మద్ సలీమ్ ప్రకటించారు. కాలనీ అధ్యక్షులుగా వి. వెంకట్‌రావు,ఉపాధ్యక్షులుగా వి. వెంకటరమణ,ప్రధాన కార్యదర్శిగా సామా సురేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరిగా జి.సంతోష్,కోశాధికారిగా మామిడి వెంకటేశ్వర్లు, కాలనీ ఉపాధ్యక్షులు/ఇన్‌ఛార్జీగా ఆడ్కి మల్లికార్జున్‌లు ఏన్నికైనట్లు ఏన్నికల అధికారి తెలిపారు. ఈ ఏన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీచేసిన వి. వెంకట్‌రావుకు 112 ఓట్లు రాగా, వై. అనిల్‌చారికి 88 ఓట్లు,ఉపాధ్యక్షులు వి. వెంకటరమణకు 145 ఓట్లు రాగా, ఈ. నర్సింహారెడ్డికి 44 ఓట్లు, ప్రధాన కార్యదర్శి సామా సురేందర్‌రెడ్డికి 137 ఓట్లురాగా, జి. రంగారెడ్డికి 62 ఓట్లు,జాయింట్ సెక్రెటరి జి. సంతోష్‌కు 130 ఓట్లురాగా,పి. రాజ్‌కుమార్‌కు 69 ఓట్లు,కోశాధికారి మామిడి వెంకటేశ్వర్లుకు 136 ఓట్లురాగా, బి. శ్రీనివాస చారికి 63 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘంకు ఏన్నికైన నూతన కార్యవర్గం ప్రతినిధులందరు ప్రత్యేకంగా కాలనీ గౌరవ పెద్దలు అయిన ఎస్. రామారెడ్డి,వేణుగోపాల్ శర్మ,ఎం. మాధవరెడ్డి,కిషన్ సింగ్,జి. ఉషా, వి. వెంకటేశ్వరి,జి. కవిత,ఎస్. వసుమతి,భారతిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఏన్నికలు నిష్పక్షపాతంగా,ప్రశాంతంగా జరుగడంలో కాలనీ గౌరవ పెద్దలు అందించిన సహకారంను తాము మర్చిపోమని,వారి ఆశీర్వాదంవల్లనే కాలనీకి నూతనంగా ఏన్నికలు జరిగాయని, తమ గెలుపుకు ఎంతో సహకారం అందించిన నూతన కార్యవర్గం తరపున కాలనీ గౌరవ పెద్దలకు,కాలనీ ఓటర్లకు,కాలనీవాసులందరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. కాలనీవాసులు తమమీద ఉంచిన నమ్మకాన్ని,విశ్వాసాన్ని ఏమాత్రం మర్చిపోకుండా,శాయశక్తుల కాలనీలో నెలకున్న సమస్యల పరిష్కారంలో శాయశక్తుల తమవంతు పూర్తి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# బతుకమ్మ పాటల సిడి ఆవిష్కరణ

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. కాంగ్రేస్ పార్టీ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి ఆద్వర్యంలో సిద్దం చేయించిన బతుకమ్మ పాటల సిడిని రాష్ట్ర బీసీ సంక్షమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు దేశవిదేశాలలో గుర్తుంపు లభించడంలో ఇక్కడి పాటలు ముఖ్యభూమిక పోషిస్తున్నాయి. నేడు ఎక్కడ చూసినా, విన్నా డప్పువాయద్దాలతో మారుమ్రోగుతున్న తెలంగాణ పాటలు అందరిని మంత్రముగ్దులను చేస్తున్నాయని పేర్కొంటు విజయలక్ష్మీతో పాటు పాటలు రాస్తున్న వారు, పాడుతున్న వారిని పొన్నం ప్రభాకర్ అభినందించారు. మినిస్టర్ క్వాటర్స్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# 3 పద్య నాటకాల ప్రదర్శన!!

## సమ్మోహనంగా కూచిపూడి నృత్యం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో జీపీఎల్ మీడియా వార్షికోత్సవ వేడుక జరిగింది.భారత్ వికాస పరిషత్‌లో దసరా వేడుకలు ప్రారంభమయ్యాయి.ప్రణవ్ కూచిపూడి ఇనిస్టిట్యూట్ పద్మశ్రీ డా.పద్మజారెడ్డి శిష్యబృందం ఈ సందర్భంగా కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు. శ్రీకృష్ణరాయబారం(శయన దృశ్యం)పద్యనాటకాన్ని ప్రద ర్శించారు. డా.ఉప్పాల అంజుబాబు -కృష్ణుడు, నందనవనం సురేంద్రనాథ్-దుర్యోధనుడు, సోమరస్వామి చౌదరి-అర్జునుడు తమ నటనతోఅబ్బురపరిచారు. గయోపాఖ్యానం( యుద్ధ ఘట్టం) ప్రదర్శన నిర్వహించారు. డా.జి.డి. నాయుడు-కృష్ణుడు, జి.మునిపాల్‌రెడ్డి-అర్జునుడు తమ నటనతో మెప్పించారు. సత్యహరిశ్చంద్ర(కాటిసీను)పద్యనాటకాన్ని ప్రదర్శించారు. రాగాల లక్ష్మీనాయుడు-హరిశ్చంద్ర,చాగంటి సాయిలక్ష్మి-చంద్రమతి తమ నటనతో సమ్మోహనపరిచారు. డా.నామా చంద్రబాబు నాయుడు సంగీత సహకారం అందించారు. బి.పరమేశ్వర్(మేకప్), రఘు(స్టేజీ అలంకరణ) ప్రతిభ చూపారు. డా.నామా చంద్రబాబు నాయుడు, ఇందుకూరి మనోహర్ రాజు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : శంభీపూర్ క్రిష్ణ




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. పలు సమస్యలను పరిష్కరించాలని కోరిక, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## కాపు సంఘం సమావేశానికి హజరైన మల్కాజిగిరి నేతలు

### ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు 'వడ్డీ' ఆత్మీయ సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆదివారం నిర్వహించిన జంటనగరాల కాపు సంఘం సమావేశానికి మల్కాజిగిరికి చెందిన కాపు సంఘం నేతలు హజరైనారు. సీనియర్ నేత వడ్డీ సుబ్బారావు, ఆయన కుమార్తె, వినాయ క్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి హజరై కాపు సోదర సోదరీమణులకు బతుకమ్మ, దేవీ శరన్నవ రాత్రి , దసరా పండ గ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులకు వారు 'ఆత్మీయ సన్మా నం' చేశారు. ఈ సమావేశానికి హజరైన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, కార్యక్రమానికి వారిని ఘనంగా స్వాగతించారు. ఈ ఆత్మీ య సన్మాన కార్యక్రమంలో బీజేపీ మహిళ నాయకురాళ్ళు అంబటి జ్యోతిర్మయి, గాయత్రీ తదితరులు పాల్గొన్నారు

# బాధితునిడికి రూ 20 వేల ఆర్థిక సహాయం చేసిన పిట్టల నాగరాజు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడు తున్న ఓ నిరుపేద దీనస్థితిని తెలుసుకున్న వినాయక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్నే నేత పిట్టల నాగరాజు, బాధితుడికి వైద్య చికిత్స నిమిత్తం రూ 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.137 వినాయక్ నగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న పిడుగు వెంకటేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు ఆదేశాలతో కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు ఆదివారం బాధితుడి నివా సానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అతడి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకు న్నాడు. బాధితుడు గత కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని తెలుసుకుని తన స్వంతం గా 15,000 రూపాయల ఆర్థిక సాయం, మరో రూ 5,000 వరకూ మందులు కొని చ్చాడు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ, బాధితుడు ధైర్యంగా ఉండా లని తామంతా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. అవసరమైతే మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకా రంతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించి, మెరుగైన వైద్య చికిత్స అందేలా కృషి చేస్తా మన్నారు. మెరుగైన వైద్య చికిత్స తీసుకుని త్వరగా కోలుకోవాలన్నారు. బాధితుడు పరిపూర్ణ ఆరోగ్యంతో, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నట్లు పిట్టల నాగరాజు తెలిపారు.

# గ్లోబల్ పీస్ అవార్డు 2025 ప్రదానం

### అందుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుండి విద్యార్థులు యువకులు, శాంతి మార్గంలో నడిచి దేశ సమైక్యత, అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డిఅన్నారు. అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతి సామరస్యానికి ప్రతీకైనా హైదరాబాద్ నగరం మనందరికీ ఆదర్శమని అన్నారు. హింస మార్గం ద్వారా జీవితంలో ఏమి సాధించలేవని కుల మతాలకు అతీతంగా ఐక్యంగా శాంతియుత జీవనం సాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ... గాంధీ పయనించిన శాంతి, అహింసా, సద్భావన వంటి అంశాలను అనుసరిస్తే సమాజం అన్ని రంగాలు పురోగమనమ్ దిశగా వెళుతుందన్నారు. మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రంగారెడ్డి జిల్లా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, సర్వమత ప్రజలు నివసిస్తున్న మన రాష్ట్రం ప్రపంచ దేశాలకు ఆదర్శమని ఇక్కడ సంస్కృతి సంప్రదాయాలు మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్లు జి వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య,ఢిల్లీ శివకుమార్, అందుగుల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాకేష్ గౌడ్, కందుకూరు మండల్ యూత్ అధ్యక్షులు సొడపు వెంకటేష్, ఉండేలా బాబురావు,మహేందర్, నరసింహా, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఏనుగు జంగారెడ్డికి రాష్ట్రం నుంచి అవార్డు లభించినందుకు శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్టూడెంట్ యాన్యువల్ నాలెడ్జ్ షేరింగ్ కాన్ఫరెన్స్ 2025



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అపోలో హాస్పిటల్స్ ఎడ్యుకేషన్ %డ% రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్సార్టియం ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ (సీఏహెచ్ఓ) సహకారంతో స్టూడెంట్ యాన్యువల్ నాలెడ్జ్ షేరింగ్ కాన్ఫరెన్స్ 2025 (ఎస్ఏకేసీఓఎన్)ను రెండో రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ప్రారంభించారు. ఈ ఈవెంట్ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆడిటోరియం, భవనం వెంకటరామ్ ఆడిటోరియం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో నిర్వహిస్తున్నారు. ఈ సమ్మేళనంలో ఆరోగ్యం, సస్టైనబిలిటీ, అకడమిక్ రంగాల నిపుణులు, నాయకులు ఒకచోట చేరి 'సస్టైనబిలిటీ %డ% గ్రీన్ హెల్త్‌కేర్' అనే థీమ్‌పై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఏకేసీఓఎన్ 2025 సావనీర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో కన్సార్టియం ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ ఇది హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల కోసం దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న వార్షిక సదస్సు అన్నారు. మొదటి సదస్సు బెంగళూరులో జరిగిందన్నారు. ఇది నాలుగో ఎడిషన్ అన్నారు. ఇది ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. మరిన్ని విద్యా సంస్థలు ఇందులో భాగం అవుతున్నాయన్నారు. ఈ ఎడిషన్‌లో 45 సంస్థలు పాల్గొంటున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపాల్, చైర్మన్ ప్రొఫెసర్ విజయరుద్ర రాజు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ వేదికగా నిర్వహిస్తున్న ఈ ఎడిషన్‌లో 500 పైగా ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న వారు 100 పైగా పరిశోధన ముఖ్యాంశాలు సమర్పించారని తెలిపారు. పదికి పైగా ప్రఖ్యాత హెల్త్‌కేర్ నిపుణులు తమ అనుభవాలు పంచుకున్నారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి గెస్ట్ ఆఫ్ హానర్‌గా పాల్గొన్నారు. ప్రముఖ సస్టైనబిలిటీ కార్యకర్త, ఢిల్లీ అపోలో హాస్పిటల్స్ కార్పొరేట్ అఫైర్స్, సస్టైనబిలిటీ హెడ్ డాక్టర్ కరణ్ ఠాకూర్ ఈ సమావేశంలో కీ నోట్ అడ్రస్ ఇచ్చారు.ఈ ఈవెంట్‌లో మొదటి రోజు మూడు ప్రీ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. అవి కిమ్స్ హాస్పిటల్స్ (సికింద్రాబాద్), కాంటినెంటల్ హాస్పిటల్స్ (హైదరాబాద్), ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ (హైదరాబాద్) లో జరిగాయి. ప్రధాన కాన్ఫరెన్స్‌లో మూడు హై-ఇంపాక్ట్ ప్యానల్ చర్చలు నిర్వహించారు. వీటిలో ఆరోగ్య రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, సస్టైనబిలిటీ నిపుణులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 500 పైగా ప్రతినిధులు ఈ విశిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారు. క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్ కోవెలమూడి, ఏపీ, ఇంటర్నేషనల్ సీఈఓ సుబ్రహ్మణ్యం యాదవల్లి, శాస్త్రవేత్త డాక్టర్ వీరబ్రహ్మం, ఐఐటీ (కాన్పూర్) %డ% ఐఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ రమన్ సక్సేనా, అపోలో హాస్పిటల్స్ సీఓఓ హర్‌కరణ్ సింగ్, అపోలో హాస్పిటల్స్ సిఎంఐఓ %డ% వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సుజోయ్ కర్, సస్టైనబిలిటీ ఆడిటర్ కీర్తి డి'సోజా, పర్యావరణ సంరక్షకుడు సంజీవ్ శివ, క్విడెల్ ఆర్థో మార్కెటింగ్ హెడ్ దేవశీష్ చౌధరి, గ్రీన్కో గ్రూప్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ విశ్వనాథ్ అట్టలూరి ఉన్నారు.

# శ్రీ ఆకాంక్ష సేవలు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహాలయ పక్షాలు,అమావాస్య లను పురస్క రించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి , పురోహితులకు స్వయంపాకం,పారిశుధ్య కార్మికులకు,పేదలకు, దివ్యాన్గులకు అన్నదానము చేయడమే కాక, నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.యాభై మందికి పైగా అన్నదానం చేసినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరము మహాలయ పక్షాల్లో తమ సంస్థ ద్వారా అన్నదానం,పురోహితులకు స్వయం పాకం తప్పక ఇస్తుంటామని,స్వర్గస్థులైన పితృదేవతల ఆశీస్సులు తమపై ఎప్పుడు ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమము నిర్వహించడం ,కొందరికైనా ఆహారాన్ని అంద చేయడము తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రమణ,రమేష్,శ్యామల పాల్గొన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలి : ఇన్స్పెక్టర్ మారుతి ప్రసాద్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని నల్లకుంట పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ మారుతి ప్రసాద్ కోరారు. నూతన ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన మారుతి ప్రసాద్ ను అడిక్ మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పాశం సాయి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆయనను కలిసి సన్మానించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. సాయి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ శాంతిభద్రల పరీక్షల కోసం బిజెపి పార్టీ పరంగా కృషి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్ శేష సాయి, నగర నాయకులు కౌండిన్య ప్రసాద్ కిషోర్ జగదీష్ సంఘం రామచందర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నివాళి..!

ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ జాతి పిత కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బీసీ చేనేత సామాజిక ఉద్యమ నాయకుడు డాక్టర్ చిక్కా దేవదాసు మాజీ తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు :ముషీరాబాద్ మేజర్ న్యూస్ :





భద్రకాళి దేవస్థానములో టి బి ఎస్ ఎస్ ఎస్ అధ్యక్షులు మోతుకూరి రామేశ్వర రావు భద్రకాళి దేవస్థానం సభ్యురాలు మయూరి సమక్షములో టి బి ఎస్ ఎస్ క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ వక్కలంక శ్రీనివాస రావు అన్నపూర్ణ దంపతులు, యామిని, కార్యనిర్వాహక కార్యదర్శి విష్ణుదాస్ వంశీ లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# బతుకమ్మ సంబరాలకు అడ్డుగా నిలిచిన బిగ్ బాస్9ను రద్దు చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రియాల్టీ షో బిగ్ బాస్ 9ను బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నిలిపివేయాలని ఓయూ జేఏసీ అధికార ప్రతినిధి సందీప్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ ఓయూ జెఏసి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బతుకమ్మ అంటేనే తెలంగాణ ప్రజల జీవన విధానం అన్నారు. అలాంటి బతుకమ్మ సంబరాలు జరుగుతున్న తరుణంలో "బిగ్ బాస్ షో"పేరుట తెలంగాణ సంస్కృతిని ,అస్తిత్వాన్ని దెబ్బ తీయాలని ప్రయత్నిస్తున్నటువంటి ఆంధ్ర పెత్తందారుల కుటిల ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. నాటి శాతవాహనుల నుండి నేటి వరకు బతుకమ్మను పూజించేటువంటి వారసత్వం ఈ తెలంగాణ ప్రత్యేకమని చెప్పారు. ఈ భూ ప్రపంచంలో ఎక్కడ పూలను గౌరవించే సంస్కృతి లేదని చెప్పారు. బతుకమ్మ అంటే కేవలం పూల పండుగనే కాదు, వర్షాకాల సమయంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడేటువంటి ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉన్నాయని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మనము త్రిమూర్తులైనటువంటి పార్వతి, శ్రీలక్ష్మి, సరస్వతి దేవతలను పూజిస్తామని తెలిపారు. పార్వతి అంటే సంతానానికి సూచిక, లక్ష్మి అంటే సంపదకు సూచిక, సరస్వతి అంటే జ్ఞానానికి సూచిక. ఇలాంటి చరిత్ర కలిగినటువంటి బతుకమ్మ-పదో శతాబ్దంలో కాకతీయుల పాలనలో రాణి రుద్రమదేవి ,యాదవ రాజ్యం పైన జరిగినటువంటి యుద్ధ విజయానికి గుర్తుగా బతుకమ్మ ఆడిందని చారిత్రక ఆనవాళ్లు ఉన్నాయి. కావున ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్నటువంటి బతుకమ్మ సంస్కృతిపై జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సందీప్, దప్పు గోపి, గడ్డం శ్రీకాంత్, నరేష్, సాయికుమార్, నరేష్, అనిల్, శ్రీనివాస్, నవీన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి కర్మన్ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన స్వయంభూ కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానములో నేటి నుంచి అక్టోబర్ 2 గురువారము వరకు శ్రీ దేవీ నవరాత్రోత్సవములు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరిగినవని ఆలయ ఈవో ఎన్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. నవరాత్రులలో భాగంగా శ్రీ దుర్గా మాత అమ్మవారికి విశేష అభిషేకములు, శ్రీ సరస్వతి అమ్మవారికి అభిషేకము అనంతరము రొజుకొక విషేష అలంకారముతో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 29 సోమవారము రోజున మూలా నక్షత్రమును పురస్కరించుకొని శ్రీ సరస్వతి అమ్మవారికి అభిషేకము, అలంకరణ అనంతరము ఉ.8.00 గం.ల నుండి చిన్నారులకు అక్షర స్వీకారోత్సవ కార్యక్రమము నిర్వహించబడును. అదే రోజున సా. 6.00 గం.లకు మహిళా భక్తుల భాగస్వామ్యముతో సద్దుల బతుకమ్మ ఉత్సవము నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. అక్టోబర్ 02 గురువారము, విజయదశమి పర్వదినము రోజున సా.6.00 గం.లకు శమీ పూజ అనంతరము రావణ దహన కార్యక్రమము జరుపబడును. నవరాత్రోస్తవము రోజులలొ ప్రతీ రోజూ సామూహిక చండీ హొమము నిర్వహించబడును. రూ. 516/- రుసుము చెల్లింపుతో భక్తులు ఇట్టి హొమములో పాల్గొనవచ్చునీ ఆమె పేర్కొన్నారు. నవరాత్రులు సందర్భంగా ఆఅయమునకు బక్తుల రద్దీ పెరిగే అవకాశమున్నందున వాహన పూజలు, అభిషేకములు, పూజల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా చూచుటకు ఆలయ పాలక మండలి చైర్మన్, ధర్మకర్తలు అర్చక సిబ్బందితో సమీక్షా సమావేశము ఏర్పాటు చేసి ప్రత్యేక సూచనలు చేసినారు. కావున, భక్తులు నవరాత్రోత్సవములలో అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

# ఘనంగా హెూమియోపతి వైద్యుడు డా. జయసూర్య జయంతి వేడుకలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రఖ్యాత హెూమియోపతి వైద్యుడు, భారత దేశంలో హెూమియోపతిని ప్రభుత్వం అధికారికంగా గుర్తించడానికి ప్రభావితం చేసిన ప్రముఖుల్లో ముఖ్యుడైన డా. ఎన్.ఎం. జయసూర్య 126 వ జయంతిని హిమాయత్ నగర్ లోని హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్ ఎం ఏ టి) భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హెచ్ మాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. జయసూర్య జయంతి స్మారక ఉపన్యాసానికి సూర్యమాణిక్ హెూమియోపతి ఫార్మాస్యూటికల్స్, శ్రీ సూర్యతేజ హెూమియో స్టోర్స్ వారు స్పాన్సర్ నిలిచారు. తొలుత దీపప్రజ్వలన చేసి డా.జయసూర్య కు నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు డా కె. గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేసి , డా. జయసూర్య ఆంధ్రప్రదేశ్ లో హెూమియోపతి అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని, వైద్యుడిగానే కాకుండా, ఆర్థిక , రాజకీయ, సోషలిస్ట్ నాయకుడిగా , సమాజ సేవలో పరిపూర్ణత కలిగిన మహెూన్నత వ్యక్తి గా కొనియాడారు. ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు ప్రసంగిస్తూ, నిరంతర వైద్యవసేవలతోపాటు, అసోసియేషన్ లో నిర్వహించే ఇతర కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా జిమ్స్ హెూమియోపతి మెడికల్ కళాశాల, పీడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్ డా. మహమ్మద్ ఇర్ఫాన్ ' రిలవెన్స్ ఆఫ్ అబ్జర్వేషన్స్ ఇన్ పీడియాట్రిక్స్ ' అంశం పై విపులంగా ప్రసంగించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవ్స్ హెూమియోపతిక్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. డా. టి. మురళిని ' అవుట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్ ఆఫ్ ది ఇయర్ - 2025 ' అవార్డు తో సత్కరించారు. సీనియర్ హెూమియోపతిక్ వైద్యురాలు డా. అన్నపూర్ణ వాఘ్రే ని ' వెటరన్ హెూమియోపత్ ' గా సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్పాన్సర్ డా. ఎ.మాణిక్ ప్రభు, డా, ఎ.సూర్యప్రశాంత్ , కుటుంబ సభ్యులు, ఐ. సి .ఆర్ .హెచ్ ( క్లినికల్ ) డైరెక్టర్ డా. వేణుగోపాల్ గౌరీ, హెచ్.ఎం.ఎ.టి.గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , ప్రాక్టీషనర్స్ , పి.జి.స్కాలర్లు ,యు.జి.లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# శారదానగర్‌లో వనస్థలిపురం భక్త సమాజం వారిచే గో పూజ కార్యక్రమం





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమహాలయ పక్ష అమవాస్య, బాద్రపద మాస అమావాస్య సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శారదానగర్ లోని కుశల్ కాంత్ శర్మ గోశాలలో ఈ టీవీ శ్రీరామ్, సిరిపురపు అప్పారావు, భక్తులు, భక్త సమాజం సభ్యులు పాల్గొని గో పూజ కార్యక్రమం భక్తుల గోత్ర నామాలతో వేద పండితులు కుశల్ కాంత్ శర్మ గో పూజ నిర్వహించి అందరికి గో మాత ఆశీర్వాదాన్ని అందజేశారు. వనస్థలిపురం భక్త సమాజం వారి ప్రేరణతో ప్రతి అమావాస్యకు క్రమం తప్పకుండా ద్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కూడా రవి శర్మ ఆధ్వర్యంలో గో పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన భక్తులు, కార్యకర్తలకు, ప్రోత్సహించిన దాతలకు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట ఒక వరం లాంటిది అని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నవోదయ కాలనీ, లింగోజిగూడకు చెందిన కుంట గోపాల్ రెడ్డి హార్ట్ స్ట్రోక్ కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డిని ఆశ్రయించారు. ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేయించారు అందుకుగాను రూ.60,000/- మంజూరు అయ్యాయి. చెక్కును వార్డ్ కార్యాలయంలో కుంట గోపాల్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయుష్ ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రభుత్వం సంస్థ ఆయుష్ మంత్రిత్వ శాఖ లోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తు కు చెందిన నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డిఅన్నారం - 10 వ ఆయుర్వేద దినోత్సవం సెప్టెంబర్ 23 , వేడుకలను పురస్కరించుకుని ఆదివారం గడ్డి అన్నారంలోని సంస్థ లో 10వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ పోషణ మాసమును పురస్కరించుకొని "ఆయుర్వేద ఆహార ఉత్సవం""మినీ ఎగ్జిబిషన్"లను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఆయుర్వేద ఆహార నియమాలను సాధారణ ప్రజలకు వ్యాప్తి చేయడం, దీని ద్వారా శారీరక ఆరోగ్యం శ్రేయస్సు గురించి అవగాహన పెంచడం ప్రాథమిక లక్ష్యం. ఈ కార్యక్రమానికి ఇన్ ఛార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఇన్స్టిట్యూట్ అధికారులు సిబ్బంది తమ పాక నైపుణ్యాలను ప్రదర్శించారు.వివిధ రకాల రుచికరమైన సాంప్రదాయ పోషక విలువలు కలిగిన వంటకాలను ప్రదర్శించారు. ఈ వంటకాలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులలో పోషకాహార లోపాలను పరిష్కరించడానికి, గర్భిణీ స్త్రీలతో సహా అందరికీ శక్తి ఆరోగ్యాన్ని అందించడానికి ఉపయోగపడతాయని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ తెలిపారు. సి.సి.ఆర్.ఏ.ఎస్. ఎన్. ఐ. ఐ.ఎం. హెచ్. ప్రచురించిన పబ్లికేషన్లను ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీదేవి ,డాక్టర్ సంతోష్ మానే, డాక్టర్ సాకేత్ రామ్ పరిశోధన అధికారులు (ఆయుర్వేదం) కె. శ్రీనివాసరావు- లైబ్రేరియన్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని ఉద్యోగులందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో దసరా పండగను జరుపుకోవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శాంతియుత వాతావరణం లో దసరా పండుగను ప్రజలు జరుపుకోవాలని నారాయణగూడ ఇన్స్పెక్టర్ ఎం. సైదేశ్వర్ విజ్ఞప్తి చేశారు. దసరా పండుగ సందర్భంగా దుర్గామాత విగ్రహాల మండప నిర్వాహకులు నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. స్టేషన్లో మండప నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. అలజడులకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారైనా శిక్షార్హులేనని వెల్లడించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ ఇన్స్పెక్టర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నెలలు నిండకముందే పుట్టిన కవలలు

**- వారం రోజులకే మరణించిన ఒక బాలుడు - సమగ్ర చికిత్సతో ప్రాణాలు కాపాడిన కామినేని వైద్యులు**




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆ దంపతులకు పెళ్లయిన చాలాకాలం వరకు పిల్లలు పుట్టలేదు. చివరకు ఐవీఎఫ్తో ప్రయత్నించారు. కడుపులో కవలలు ఉన్నారని ఆనందించారు. కానీ, ఆరోనెలలోనే ఆమెకు నొప్పులు వచ్చి, ఉమ్మనీరు పోతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఆ దంపతులు ఆందోళనతో హైదరాబాద్ వచ్చి ఇక్కడ ప్రసవం చేయించుకున్నారు. అప్పటికీ వైద్యులు వారం పాటు ఆమెకు ప్రసవం చేయకుండా ఆపి.. తర్వాత చేశారు. పిల్లలిద్దరికీ తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉండడంతో పుట్టిన రెండోరోజు కామినేని ఆస్పత్రికి తీసుకొచ్చారు. మొదటి వారానికే తీవ్రమైన ఫంగల్ ఇన్ఫెక్షన్, కిడ్నీ సమస్యలతో ఒక బాబు మరణించాడు. రెండోబాబుకు కూడా అనేక సమస్యలున్నాయి. ఇతడు మాత్రం వాటన్నింటితో పోరాడి, గెలిచి, చివరకు మృత్యుంజయుడిగా నిలిచాడు. ఇందుకు సంబంధించిన వివరాలను కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఆర్.వి సౌజన్య తెలిపారు. ఐవీఎఫ్ చేయించుకున్నవారికి పూర్తిగా అంటే 38–40 వారాల పాటు పిల్లలు కడుపులో ఉండడం కష్టమే. కానీ కనీసం ఏడునెలలు నిండితే, అంటే 28 వారాలు గడిస్తే మంచిది. కానీ, ఈ కేసులో మాత్రం 23–24 వారాలకే ఆమెకు నొప్పులు రావడం, నీరు పోవడం మొదలైంది. 26వ వారానికి కవలలు పుట్టారు. ఇలా ఉమ్మనీరు పోయిన ఆరు గంటల తర్వాత పుట్టిన పిల్లలకు బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువ. ఇద్దరు మగపిల్లల్లో ఒకరు తీవ్రమైన ఫంగల్ ఇన్ఫెక్షన్, కిడ్నీ సమస్యలు రావడంతో మొదటి వారానికే మరణించాడు. మరో బాబు పుట్టాక ఏడవలేదు. దాంతో అతడికి ఊపిరితిత్తుల సమస్య వచ్చి.. రెండు నెలల పాటు వెంటిలేటర్ పెట్టాల్సి వచ్చింది. రక్తంలో బాగా ఇన్ఫెక్షన్లు ఉండడం, దానికితోడు ఎన్ఈసీ అనే కండిషన్ కారణంగా తాగిన పాలను పేగులు అరిగించుకోలేక.. పొట్ట ఉబ్బడం, వాంతులు, హార్ట్ రేట్, ఆక్సిజన్ లెవెల్స్ తగ్గడం లాంటి సమస్యలు వచ్చాయి. ఈ ఎన్ఈసీ సమస్య మూడు సార్లకు పైగా వచ్చింది. దీనికోసం ఫీడింగ్ ట్యూబ్ ద్వారా గ్లూకోజ్ లాంటి ద్రావణాలను నిరంతర డ్రిప్స్ రూపంలో ఫీడ్స్ను ఇస్తారు. ఇది చాలా అరుదుగా చేస్తారు. వీటన్నింటికీ తోడు బాబుకు మూలుగ ఉత్పత్తి తగినంత లేకపోవడంతో హెమోగ్లోబిన్ బాగా తక్కువగా ఉంది. ఉండాల్సినంత షుగర్ కూడా లేక లో షుగర్ సమస్య వచ్చింది. తొలుత బ్యాక్టీరియల్, తర్వాత ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చాయి. హెమోగ్లోబిన్ లేకపోవడంతో 3 నెలల వ్యవధిలో దాదాపు 12 యూనిట్ల రక్తం ఎక్కించాల్సి వచ్చింది. బాబుకు ముందుగా యాంటీబయాటిక్స్, యాంటీఫంగల్ మందులతో చికిత్సలు చేశాం. పాలు తీసుకోలేకపోవడంతో టోటల్ పేరెంటల్ న్యూట్రిషన్ (టీపీఎన్) ద్వారా పోషకాలు అందించాం. ఒకటిన్నర నెలలు ఇలా ఇచ్చాక అప్పుడు క్రమంగా 30 వారాల వయసుకు బాబు 1.05 కిలోల బరువుకు వచ్చాడు. క్రమంగా చికిత్సలకు స్పందించడంతో రెండు నెలల తర్వాత వెంటిలేటర్ తీసేసి ఆక్సిజన్ మాత్రం అందించాం. జ్వరం తగ్గడం, హెమోగ్లోబిన్ తగినంత రావడంతో ఊపిరి పీల్చుకున్నాం. బాబుకు హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడంతో పదేపదే రక్తపరీక్షలు కూడా చేయలేదు. లక్షణాలను బట్టే చాలావరకు చికిత్స అందించాం. వీలైనంతవరకు నొప్పిలేకుండా చూడాల్సి వచ్చింది. పిల్లల మెదడు ఎదుగులకు అది చాలా ముఖ్యం. 36 వారాల వయసుకు వచ్చేసరికి బాబు 1.5 కిలోలకు చేరుకున్నాడు. అప్పుడు ఆక్సిజన్ కూడా తీసేసి ఎన్ఐసీయూ నుంచి వార్డుకు తరలించాం. అప్పట్నుంచి బాబుకు పాలు పట్టించడం, తర్వాత వీపుమీద తట్టడం లాంటివి తల్లికి నేర్పించాం. 38 వారాలకు 1.7 కిలోల బరువు రావడంతో బాబును డిశ్చార్జి చేశాం. మొత్తం ఆస్పత్రిలో మూడునెలలు చికిత్స చేయాల్సి వచ్చింది. ఇన్నింటినీ తట్టుకుని మామూలుగా పుట్టే సమయానికి బాబు సాధారణ బరువు సంతరించుకోవడం, సమస్యలన్నీ తగ్గడం ఎంతో సంతోషకరం. ఒకరకంగా చెప్పాలంటే ఈ బాబు చావును జయించాడు. అయితే ఇప్పటి నుంచి బాబు ఎదుగుదల దశలను గమనిస్తూ మెడ నిలబెట్టడం, పాకడం, శబ్దాలకు స్పందించడం, కంటి పరీక్ష లాంటి లక్షణాలు చూసుకోవాలి. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి" అని డాక్టర్ ఆర్.వి. సౌజన్య వివరించారు.

## దేశంపై విషం కక్కుతున్న పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడవద్దు

**పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండి పాటు**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిత్యం మన దేశం పై విషం కక్కుతున్న ఉగ్రవాద దేశం పాకిస్తాన్ తో క్రికెట్ మ్యాచ్ సిగ్గుచేటని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వినర్ డాక్టర్ డిద్ది సుధాకర్ విమర్శించారు. హైదరాబాద్, ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఇండియా ,పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆప్ పార్టీ నిరసన ప్రదర్శన నిర్వహించింది ఈ సందర్భంగా డాక్టర్ డిద్ది సుధాకర్ మాట్లాడుతూ.. మన దేశం పై ఉగ్రవాదులతో దాడులు చేయిస్తున్న పాకిస్తాన్ తో క్రికెట్ మ్యాచ్ ఆడడానికి ప్రధాని మోదీ అనుమతి ఇవ్వడం దుర్మాగామన్నారు తక్షణమే ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ రద్దు చేయాలనీ అయన డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమం లో అప్ రాష్ట్ర నేతలు రాముగౌడ్, విజయ్ మల్లంగి ,ఎండి మజీద్, యమున గౌడ్, జిల్లోజు హేమ, సుదర్శన్, డా సొలొమాన్రాజ్, అబ్దుల్ ముఖతదిర్ , రాకేష్ రెడ్డి, జావీద్, షరీఫ్, మౌనిక, లియకత్ ఖాన్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# సందర్శన...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాంనగర్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ లో కాల్వ పనిలను సందర్శించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, బస్తీ అధ్యక్షులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనాటి బంధమేనాటిదో!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి 79(ఈనాటి ఈ బంధమేనాటిదో!)త్యాగరాయ గానసభలో నిర్వహించారు.సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ రిటైర్డ్ డీఎం కొప్పరపు వెంకటరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయని శారద రాజేష్ రెడ్డి మారుతీరావు ప్రసాద్ రావు వంశీ కృష్ణ పాల్గొని కొప్పరపు ను సత్కరించారు.



డి. సుబ్రమణ్యం బీ ఎస్ ఎన్ మూర్తి ఆర్.ప్రసాద్ రావు డి. అమరేశ్వర శర్మ రాయప్రోలు శర్మ భూదరాజు రమాదేవి కుమారస్వామీ ఎన్ జీ కే మూర్తి ఆమంత జ్యోత్సన కురుగంటి సులోచన శేష సాయి ప్రసాద్ మాధవలక్ష్మి డి.కాత్యాయని నవరాగ సరాగాలు– డి. సుబ్రమణ్యం బీ ఎస్ ఎన్ మూర్తి ఆర్.ప్రసాద రావు ఆధ్వర్యంలో పాటల వేడుక జరిగింది.అక్కినేని నాగేశ్వర రావు 101జయంతి ని నిర్వహించారు.కార్యక్రమాన్ని ఆమంత సమన్వయము చేశారు.శ్రీవల్లి బి.లక్ష్మి రమణి.అయ్యగారి లక్ష్మి తులసి గూడూరి శ్రీనివాస్ పెర్వాల మంజుల(సంజు)పాటలు ఆలాపించారు.సంస్థ ,3వ ఈవెంట్ ఇది.ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది.ముషీరాబాద్ మేజర్ న్యూస్ :

## భద్రతా ప్రమాణాలే పరిశ్రమ ప్రగతికి పునాది

**- జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోసివ్స్ మిశ్రా**

**- గ్యాస్ సిలిండర్ నిబంధనలు, పరిశ్రమ ప్రమాణాలు'పై ప్రాంతీయ భద్రతా సదస్సులో**



మేజర్ న్యూస్ : భద్రతా ప్రమాణాలే పరిశ్రమ ప్రగతికి బలమైన పునాది అని పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోసివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోసివ్స్ వీకే మిశ్రా తెలిపారు. దేశంలోని పారిశ్రామిక, వైద్య వాయువుల పరిశ్రమ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'ఇండస్ట్రియల్, మెడికల్ గ్యాసులపై ప్రాంతీయ భద్రతా సదస్సు'ను హైదరాబాద్‌లోని హోటల్ వెస్టిన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలంలో ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. కోవిడ్ వంటి సంక్షోభ సమయంలో పరిశ్రమ చేసిన పనులు చాలా ప్రశంసనీయమైనవన్నారు. అయితే, మనం మన వంతు కృషి పూర్తిగా చేశామా? లేక మరింత మెరుగ్గా చేయడానికి అవకాశం ఉందా? అనే ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అప్పుడే భవిష్యత్తు సంక్షోభాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలమన్నారు. ఆ సమయంలో లిక్విడ్ ఆక్సిజన్ నిల్వ, క్రయోజెనిక్ సిలిండర్ల ఏర్పాటు వంటి రెండు ప్రధాన అంశాలు సక్రమంగా ఉంటే, పరిస్థితుల నిర్వహణ మరింత సులభంగా జరిగేదేమోనని చెప్పారు. అలాంటి అంశాలపై పునరాలోచన చేయాలన్నారు. ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ పరిశ్రమకు, వ్యాపారవేత్తలకు అందించిన సహకారం అభినందనీయం అన్నారు. భద్రతా ప్రమాణాలను ఉన్నతంగా ఉండాలంటే, సిలిండర్ల గుర్తింపు, పీరియాడిక్ టెస్టింగ్, వాడని సిలిండర్లను రద్దు చేయడం వంటి అంశాలపై కఠినంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ గ్యాసెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాకేత్ టికూ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాల్లో ఈ అసోసియేషన్ భారత గ్యాస్ పరిశ్రమకు స్వరంగా నిలిచిందన్నారు.

## మాధురి నృత్యంలో విద్యార్థినులకు 25 రోజుల శిక్షణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణా భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, సింగిడి సాంస్కృతిక సంస్థ, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ సహకారంతో 25 రోజుల పాటు మాధురి నృత్యం లో తెలంగాణా జానపద కళాకారుడు విశ్వకర్మ డి ఆర్ కె చే విద్యార్థినులకు శిక్షణ నిర్వహించి, ముగింపు కార్యక్రమం మరియు ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ – ఛాన్సలర్, ఆచార్య సూర్యధనుంజయ్, ప్రిన్సిపాల్ డా. లోక పావని, యూనివర్సిటీ పౌర సంబంధాల అధికారి డా. కృష్ణాజీ అతిథులుగా పాల్గొని విద్యార్థునిలకు జ్ఞాపికలు మరియు సర్టిఫికెట్స్ అందించారు. వైస్ – ఛాన్సలర్ గారు మాట్లాడుతు విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండ కళలలో కూడ ప్రతిభ చూపిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వ్యాఖ్యానం మరియు వందన సమర్పణ కుమారి మనోజ్ఞ కావించారు.

## నాలా రిటర్నింగ్ వాల్ పనులను చేపట్టాలని ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ షాంగ్రిల్లా విల్లాస్ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఫాక్స్ సాగర్ రిటర్నింగ్ వాల్ పాక్షికంగా దెబ్బతిందని, వెంటనే రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్ల గుండా వెళ్లే నాలాలకు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టి ముంపు ప్రాంతాల సమస్యను తగ్గించామన్నారు.రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎక్కడైనా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు మిగిలిపోయి ఉంటే వాటిని చేపట్టి ముంపు రహిత ప్రాంతంగా కుత్బుల్లాపూర్ ను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం అధికారులతో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే పాక్షికంగా దెబ్బతిన్న రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో షాంగ్రిల్లా విల్లాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ భార్గవ్ నారాయణ, చంద్రశేఖర్, హన్మంత్ రావు, శ్రీనివాస్, రాజు, రవి, మాధవ్, మధన్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓస్ యూనియన్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జిఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉధ్యమంలో కీలక పాత్రను పోషించారని,1952లో ఆసిఫాబాద్ నియోజకవర్గంనుంచి ఏమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కొండా లక్ష్మణ్ బాపూజీ 1969లోలో తన మంత్రి పదవికి రాజీనామాచేసిన గొప్ప నిబద్ధత కలిగిన రాజకీయవేత్తఅని ఆయన శ్లాఘించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీఅని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్ కార్యదర్శి కె.శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, నాయకులు మురళి రాజు,ముఖీమ్,ఏ.పి.ఆర్.ఓ మహ్మద్ వహీద్,ముస్తఫాతోపాటు పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వనస్థలిపురంలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

### సిసి రోడ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ – శివాలయంలో ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఆదివారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం జై హింద్ బాబు గల్లీలో ఏర్పాటుచేసిన సిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమకు పార్కు, కమ్యూనిటీ హాల్ కావాలని కార్పోరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పోరేటర్ పార్క్‌తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి శివాలయంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ ప్రతినిధి హరేందర్‌రెడ్డి, క్రాంతి హిల్స్ కాలనీ అధ్యక్షులు బద్దం రాంరెడ్డి, సాయికిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం : తాడేపల్లి హనుమత్ ప్రసాద్

### ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం






చందానగర్,మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు.

1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో భారీ వర్షం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్‌తోపాటు చుట్టుపక్కల కాలనీల్లో ఆదివారం ఉదయం నుంచి ఎండ ప్రతాపం చూపించగా, సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంట పాటు కురిసిన వర్షానికి డివిజన్ కేంద్రంతో పాటు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు కూడా జలమ యమయ్యాయి. వీధులన్నీ చెరువులను తలపించాయి. ఓవైపు బతుకమ్మ సంబురాలు ప్రారంభం కాగా, మహిళలు వర్షం తగ్గిన తర్వాత వేడుకలు జరుపుకొన్నారు. బతుకమ్మ వేడుకకు వానమ్మ ఆశీర్వాదం అంటూ పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా కామరాజుగడ్డ బాబురావు శత జయంతి వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ 15వ వార్షికోత్సవం సందర్భంగా కామరాజుగడ్డ బాబురావు శత జయంతి వేడుకలు శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం భాష, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్ర భారతి లోని సమావేశం మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొహిబిషన్, ఎక్సజ్ శాఖ విశ్రాంత ఆడిషనల్ కమీషనర్ యన్. అజయ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామరాజుగడ్డ బాబురావు కళా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్త, ప్రొఫెసర్ డా. వై.వి.యన్. కృష్ణమూర్తి, కిన్నెర ఆర్ట్ థియేటర్ కార్యదర్శి మద్దాళి రఘురాం, సంస్థ అధ్యక్షుడు కామరాజుగడ్డ రమణ, కార్యదర్శి కామరాజుగడ్డ వాసవి దత్తా రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కామరాజుగడ్డ బాబురావుగారి జీవనమాలిక "మధుర స్మృతులు" పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గిరిజ సీతారావమ్మ కామరాజుగడ్డ బాబురావు జీవన సాఫల్య" పురస్కారంతో పాటు విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్, దూరదర్శన్, ఢిల్లీ, అష్టావధాని, శతాధిక గ్రంథకర్త రేవూరి అనంత పద్మనాభరావు, కాకినాడ మ్యూజికల్ గ్రూప్ ఫౌండర్ జి.యస్.జె. కుమార్ కు యమ్. వి. రామారావు, మల్యాల హైమావతి కళా పురస్కారాలను ప్రధానం చేశారు. సభకు ముందు వాసవదత్త రమణ ఆర్ట్స్ వారిచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సభకు డా ద్విభాష్యం కామేశ్వరరావు వ్యాఖ్యాత వ్యవహరించారు.

## మల్కాజిగిరిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు షురూ...



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బతుకమ్మ సంబరాలు మల్కాజిగిరిలో ఘనంగా ప్రారంభమైనాయి. తొలి రోజు ఆదివారం సాయంత్రం మల్కాజిగిరిలోని పలు కాలనీలలో మహిళలు తమ ఇళ్ల ముంగిట తీరొక్క రంగు రంగు పూలతో బతుకమ్మలను అలంకరించి గౌరమ్మ చుట్టూ చేరి బతు కమ్మ ఆట పాటలతో సరదాగా గడిపారు. హఠా త్తుగా వర్షం కురవడంతో మహిళలు కొంత నిరాశ చెం దారు. వర్షం తగ్గిన తర్వాత వివిధ కాలనీలలోని అపార్టుమె ంట్లు లలో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ సం బురాలు ఘనంగా జరుపుకున్నారు.



## మల్లేపల్లిలోని వాంబే కాలనీలో పైప్‌లైన్‌కోసం తవ్విన రోడ్లకు ప్యాచ్ వర్క్‌ను చేపట్టండి– కె. పవన్‌కుమార్

అబిడ్స్‌జోన్ ఇన్ ఛార్జీ,మేజర్‌న్యూస్ః మల్లేపల్లి వాంబే కాలనీలో పైప్‌లైన్‌కోసం త్రవ్విన రోడ్లకు సంబంధిత అధికారులు ప్యాచ్ వర్క్ చేపట్టకపోవడంతో సోమవారంనుంచి ప్రారంభంఅయ్యే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో మండపాలవద్ద భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురికావల్సి వస్తుందని, సంబంధిత అధికారులు వెంటనే రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయాలని బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ సంబంధిత అధికారులను కోరారు. వాంబే కాలనీవాసులు పలు సమస్యలతో ఇబ్బందులకు గురిఅవుతున్నారని,అన్ని సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తగిన చొరవ తీసుకోవాలన్నారు.



## సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను కాజేసిన ఇద్దరు నకిలీ లబ్దిదారులను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు





సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః సి.ఎం.ఆర్.ఎఫ్.కు సంబంధించిన చెక్కులను ఎంతో చాకచక్యంగా తస్కరించిన ఇద్దరు నకిలీ లబ్దిదారులను ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి,వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ కె. వేంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... పగడాల శ్రీనివాసరావు (23),యాస వెంకటేశ్వర్లు (50)లు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను కాజేసేందుకు నకిలీ లబ్దిదారులుగా అవతారం ఎత్తి, ఏకంగా రూ.8,71,000ల చెక్కులను తమ సొంత బ్యాంకు ఖాతాలో జమచేసుకుని,డబ్బులను డ్రా చేసుకున్నట్లు ఆయన చెప్పారు. చెక్కుల దుర్వినియోగం కేసులో మొత్తం 13 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కేసును వెస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.ఎం. విజయ్‌కుమార్ ఆదేశాలమేరకు జూబ్లీహిల్స్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు,డి.ఐ. సత్యనారాయణల ఆధ్వర్యంలో శరవేగంగా దర్యాప్తు చేపట్టి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల దుర్వినియోగం కేసును ఏట్టకేలకే ఛేధించి,నిందితులను కటకటాలకు పంపించారు.

## మిషన్ మోది రాష్ట్రీయ సంఘ రాష్ట్ర సానిటేషన్ అండ్ హెల్త్ చీఫ్‌గా డా. దివ్య చందనా నియమాకం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సానిటేషన్ అండ్ హెల్త్ చీఫ్‌గా నల్లగండ్లకు చెందిన ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్, సంఘ సేవకురాలు,వౌ అండ్ మామ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకురాలు డా. దివ్య చందనా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఠాకూర్ తగిన నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డా. దివ్య చందనా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఠాకూర్ తనమీద ఎంతో నమ్మకం ఉంచి,త నను తెలంగాణ రాష్ట్ర సానిటేషన్ అండ్ హెల్త్ విభాగానికి ప్రత్యేకం గా రాష్ట్ర చీఫ్‌గా నియ మించి నందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. తాను ఓ డాక్టర్‌గా, సంఘ సేవకు రాలిగా విధులు ని ర్వహిస్తున్నందునే,సమాజాభివృద్ధికి తాను అందిస్తున్న సేవలను సంఘ్ గుర్తించి, తనకు ఈ పదవిలో నియమించిందన్నారు. సంఘ్ తరపున తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛ్ రాష్ట్,పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యంపట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,ప్రజల్లో సానిటేషన్,హెల్త్‌మీద తగిన అవగాహన కార్యక్రమాలు చేపట్టి,ప్రజలను చైతన్యవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా పాటుపడతానని డా. దివ్య చందనా తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి,అభివృద్ధి పనుల గురించికూడ ప్రజలకు వివరిస్తానన్నారు.



# గుండె ఆరోగ్యంపై అవగాహన కోసం కార్డియాక్ రిహాబ్ రన్

## క్రమబద్ధమైన రిహాబ్ ప్రోగ్రామ్‌ల గుండెపోటు నివారించొచ్చు - సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్




అమీర్ పేట,మేజర్ న్యూస్:గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు,గుండెపోటు నివారణలో వ్యాయామం,జీవనశైలి మార్పుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు అపోలో హాస్పిటల్స్,కార్డియాక్ రిహాబ్ ఫౌండేషన్ ఆదివారం సంయుక్తంగా 'కార్డియాక్ రిహాబ్ రన్' నిర్వహించాయి.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజీవ్ గార్గ్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న గుండెపోటులకు ప్రధాన కారణాలు జీవనశైలి,ఒత్తిడి,అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అని తెలిపారు.గుండెపోటు వచ్చిన తర్వాతే కాకుండా ముందుగానే నివారించడానికి 'కార్డియాక్ రిహాబ్' ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.దాదాపు 90శాతం గుండెపోటులను సరైన అవగాహన,క్రమబద్ధమైన రిహాబ్ ప్రోగ్రామ్‌లతో నివారించవచ్చని పేర్కొన్నారు. అయితే,ప్రపంచ ఆరోగ్య సంస్థ క్లాస్ 1ఏ సిఫారసు చేసిన కార్డియాక్ రిహాబ్ సౌకర్యాలు భారతదేశంలో ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదని అభిప్రాయపడ్డారు.తేజస్వి రావు వీరపల్లి మాట్లాడుతూ రన్ అనంతరం నిర్వహించిన అవగాహన సెషన్‌లు, ఫిట్‌నెస్ ప్రదర్శనలు, గుండెపోటు నుంచి కోలుకున్న రోగుల అనుభవాలు అందరికీ స్ఫూర్తినిచ్చాయని తెలిపారు.దేశంలోనే మొదటి అడ్వాన్స్‌డ్ కార్డియాక్ రిహాబ్ సెంటర్‌గా హైదర్‌గూడ కేంద్రం ఇప్పటికే 120 మందికి పైగా రోగులకు ప్రయోజనం చేకూర్చిందని చెప్పారు.డాక్టర్ రాచపల్లి రెడ్డయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ పరుగు వలన శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రోజూ కొంత సమయం పరిగెత్తడం అలవాటు చేసుకుంటే గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు,ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తద్వారా గుండెపై ఒత్తిడి ప్రభావం తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఫిట్‌నెస్ ఔత్సాహికులు, గుండె రోగులు,వైద్యులు, మరియు సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 600 చిన్నారులతో 'హస్తముద్రల' పై " శ్లోక పఠనం" కార్యక్రమం





కొండాపూర్,మేజర్ న్యూస్ : గౌరీశంకర్ కోమలి శంకర్ ఆధ్వర్యంలో శ్రీ సౌఖ్య నృత్య కళా నికేతన్ సంస్థ నేతృత్వంలో శనివారం శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆరు వందల మంది చిన్నారులతో అభినయ దర్పణం లో హస్తముద్రలపై శ్లోక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వండర్ బుక్ వరల్డ్ రికార్డు సంస్థ స్పార్క్ ఆఫ్ ట్రెడిషన్ లలో నమోదు చేసారు. దాదాపు నలభై మంది నాట్య గురువులు ఇరవై మంది ఆత్మీయ అతిథులు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంగీత నాట్యాచార్యులు డా. పసుమర్తి శేషు బాబు , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ , ఎడ్ల రమేశ్ ,భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయం చైర్మన్ భైంసా సుధాకర్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జై భవాని యూత్ అసోసియేషన్ వారి శ్రీ దుర్గమ్మ తల్లి ఆగమన్ కార్యక్రమం

● భక్తుల కోలాటాలు, దాండియా నృత్యాల మధ్య అమ్మ వారికి స్వాగతం పలికిన యూత్ సభ్యులు ● హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅమ్మలగన్న అమ్మ శ్రీ దుర్గమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీవరకు వనస్థలిపురం శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం దుర్గమ్మ తల్లికి ఆగమన్ కార్యక్రమాన్ని పనామా చౌరస్తా నుంచి గణేష్ దేవాలయం వరకు భక్తి శ్రద్దలతో, మేళ తాళాల మధ్య, భక్తుల కోలాటాల మధ్య, దాండియా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ వారి ఆగమన్ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని దుర్గమ్మ తల్లికి స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ఉత్సవాలు ఘనంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని అమ్మ వారిని ప్రార్ధిస్తున్నట్లు సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు చైతన్య, త్రిశూన్, ఫణి, శ్రీకాంత్, కిట్టు, సుమన్, మహేందర్‌తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో... 'విజయ దశమి ఉత్సవం'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి వసంతపురి కాలనీలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 'విజ య దశమి ఉత్సవం' జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి పివి సుబ్రహ్మణ్యం, అఖిల భారతీయ సాహి త్య పరిషత్ పూర్వ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట రెడ్డి, నగర సంఘచాలకులు జూలూరి శ్రీనివాస్ హజరైనారు. ఈ సందర్భంగా.వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాల పేరుతో సమాజంలో సంఘాన్ని తీసుకునే ఓ మహత్తర కార్యము గురించి వివరించారు. రామాయణ మహాభారతంలో జరిగిన సంఘటనలు విజయదశమి ఉదాహరణలు, సంఘం ఈ వంద సంవత్సరాల్లో చేసిన సమా జసేవ కార్యక్రమాల గురించి వివరించారు. డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని స్థాపించారని, ఆనాటి నుండి ఈనాటి వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని సమా జంలో సంఘశక్తి కలియుగే అని చెప్పి సమా జం ద్వారానే ఈ దేశం మళ్ళీ ఆ విశ్వ గురు స్థానంలోకి వెళ్తుందని డాక్టర్ జి ఆనాడే చెప్పారన్నారు. ఇది భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి చెప్పిన సందర్భంలో నిది అని తెలిపారు. భారతంలో కృష్ణుడుని, అర్జనుడు అడుగుతాడు..నువ్వు ఎల్లప్పుడూ ఎలా అవతరిస్తావు అని..? దీనికి కృష్ణుడు ఇలా సమాధానం చెప్తాడు. సత్యయుగంలో నర సింహుడిగా, త్రేతాయుగంలో రాముడిగా, ద్వాపర యుగంలో కృష్ణుడిగా, కానీ కలియు గంలో నేను ఒక వ్యక్తి రూపంలో రాను. సంఘటిత సమాజం ఉన్నప్పుడు ఆ సమా జమే నా శక్తి అవుతుందని అన్నారని వారు తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజంలో పంచ పరివర్తన అనే మంత్రంతో ముందుకు వెళుతుంది. సమాజంలో ఐదు రకాలుగా పరివర్తన రావాలని సంఘం ఉద్దే శ్యమన్నారు. కుటుంబ ప్రబోధన్, సామరస్య త, పర్యావరణం, స్వదేశీ, పౌర విధులు ఈ విధంగా ఐదు రకాలుగా సమాజంలో మార్పు తేవాలని సంఘం యొక్క ఆలోచన అని వారు స్పష్టం చేశారు

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ : కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని, సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని కె.యం.ప్రతాప్ విద్యార్థులకు సూచించారు. ఆదివారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ వారు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బతుకమ్మకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులకు, ఆయమ్మలకు బతుకమ్మ దసరా పండుగలకు కానుకగా సిఎంఆర్ గిఫ్ట్ ఓపన్స్ ను అందజేశారు. పండుగ రోజున ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించాలనే ఆకాంక్షతో సీఎంఆర్ గిఫ్ట్ కూపన్స్ ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, ప్రధానోపాధ్యాయురాలు ప్రేమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా బాధితులను పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్, మిథుల నగర్, నర్సింహ నగర్, గాలిపోచమ్మ బస్తిలో ఆదివారం ఉదయం హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆ ప్రాంతానికి చేరుకొని భూ కబ్జాదారుల చేతుల్లో మోసపోయిన పేద ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ భూమిని కాపాడకపోవడంలో పూర్తి బాధ్యత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలాదే అని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇక్కడ స్వచ్ఛమైన ప్రకృతి వైపరీత్యం కనపడేది, అలా క్రమానుగుణంగా భూ కబ్జాదారుల పోకడల వల్ల పేద ప్రజలు మోసపోయారని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దూరదృష్టితో భూ కబ్జాదారుల నుండి పేద ప్రజలను రక్షించడం కోసం, భూ కబ్జాదారుల ఆగడాలను ఆపడం కోసం హైడ్రా తీసుకురావడం జరిగిందన్నారు. డుబ్లికేట్ పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి ఎకరాల కొద్ది స్థలాలు కబ్జాచేసిన భూ బకాసురుల బడతం పట్టేందుకే హైడ్రా వచ్చిందన్నారు. గూడు కోసం గుప్పెడు



కష్టం చేసి, పుస్తె మట్టెలు అమ్ముకొని భూ కబ్జాదారుల చేతుల్లో మోసపోయిన ప్రజల బాధను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాసితులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌కెడినగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి సభ్యులు ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వారు కార్పోరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పొనుగోటి శ్రీధర్‌రావు, ట్రెజరర్ ఎన్.వి. కృష్ణారావు, వైస్ ప్రసిడెంట్ వెంకటరమణ, జాయింట్ సెక్రటరీ రూప్లానాయక్, నారాయణ, నాగార్జునచారి, కో ఆర్డినేషన్ కమిటి మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, నరసింహస్వామి టెంపుల్ చైర్మన్ సోమారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంకట్ రెడ్డి, పోచయ్య, అమర్‌నాద్, కొండల్‌రెడ్డి, రత్నబాబ, ఇబ్రాహిం, కాంతారావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ విద్యార్థి విభాగంలో ఏబీవీపీ ఘన విజయం

- అధ్యక్షుడిగా శివ పాలెపు గెలుపు
- ప్రధాన కార్యదర్శి గా శ్రుతి ప్రియ, సంయుక్త కార్యదర్శిగా సౌరభ్ శుక్లా విజయం
- హర్షం వ్యక్తం చేస్తున్న బీజేపీ నేతలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థి సంఘం ఎన్నికల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఏబీవీపీ %-% ఎస్ఎల్‌వీడీ కూటమి సెంట్రల్ ప్యానెల్‌లోని అన్ని పదవులను కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో కూటమికి చెందిన శివ పాలెపు అధ్యక్షుడిగా, శ్రుతి ప్రియ ప్రధాన కార్యదర్శిగా, సౌరభ్ శుక్లా సంయుక్త కార్యదర్శిగా గెలుపొందారు. వీనస్, జ్వాలా సాంస్కృతిక, క్రీడా కార్యదర్శులుగా గెలుపొందారు. ఈసారి ఓటింగ్ శాతం 81 శాతం కన్నా ఎక్కువ నమోదవడం గమనార్హం. ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ లాంటి ఇతర ప్రధాన విద్యార్థి సంఘాలపై ఏబీవీపీ సత్తా చాటింది. ప్రతిష్ఠాత్మక ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఏబీవీపీ గెలిచిన తర్వాత హెచ్‌సీయూలో కూడా ఏబీవీపీ కూటమి విజయం సాధించడం పట్ల బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఐటి సెల్ నాయకుడు అమిత్ మాల్వీయా ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం ఎన్నికల్లో ఏబీవీపీ క్లీన్ స్వీప్ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యూఐ తుడిచిపెట్టుకుపోయిందని, రాహుల్ గాంధీ జెన్-జెడ్ విప్లవం కలలు తొలగిపోయాయన్నారు. పాట్నా, ఢిల్లీ, జేఎన్ యూ, మణిపూర్, గౌహతి, పంజాబ్, ఉత్తరాఖండ్ వంటి విశ్వవిద్యాలయాల్లో కూడా ఏబీవీపీ సత్తా చాటిందని, ఇప్పుడు హెచ్‌సీయూని కైవసం చేసుకుందని పేర్కొన్నారు.

# అక్టోబర్ 8 నుంచి 11వ తేదీ వరకు..
# న్యూఢిల్లీలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : సైబర్ సెక్యూరిటీ ప్రధాన కేంద్రంగా టెలికమ్యూనికేషన్స్ శాఖ, సెల్యులర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 8 నుంచి 11వ తేదీ వరకు న్యూఢిల్లీని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో ఇండియా మొబైల్ కాంగ్రెస్స్ 2025 జరగనుంది. నాలుగు రోజులు జరగనున్న ఈ ఇండియా మొబైల్ కాంగ్రెస్ భారత డిజిటల్ ఎకోసిస్టమ్ పరిమాణం, ఉత్సాహాన్ని ప్రదర్శించనుంది. ఈ కార్యక్రమానికి 150 పైగా దేశాల నుంచి 1.5 లక్షలకు పైగా సందర్శకులు, 400 పైగా ప్రదర్శకులు, భాగస్వాములు (30పైగా మంత్రిత్వ శాఖలు కలిపి), 7,000 పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, 100 సెషన్లలో 800 వక్తలు పాల్గొననున్నారు. సందర్శకులు 1,500 పైగా అధునాతన ప్రదర్శనలతో మమేకం కాగలరు. వీటిలో తరువాతి తరం కనెక్టివిటీ, ఎలక్ట్రానిక్స్ తయారీ, కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలు, ఎల్‌ఓటీ తదితర రంగాలు ఉంటాయి. భారత సైబర్ సెక్యూరిటీ పరిశ్రమ అనూహ్యంగా వృద్ధి చెందుతుంది. వ్యూహాత్మక ప్రాముఖ్యత దశలో ప్రవేశిస్తోంది. ఐఎంఏఆర్సీ నివేదిక ప్రకారం.. 2024లో భారత సైబర్‌సెక్యూరిటీ మార్కెట్ 9.8 బిలియన్ల డాలర్లుగా ఉంటే, 2033 నాటికి 36.8 బిలియన్ల డాలర్లకు చేరుకుని, 15.8 శాతం సీఏజీఆర్ వృద్ధిని చూపే అవకాశం ఉంది. విభిన్న రంగాలలో వేగవంతమైన డిజిటలైజేషన్, క్లౌడ్ అనుసరణలో విస్తరణ, విస్తృతమైన 5జీ, ఎల్‌ఓటీ ప్రవేశం, పెరుగుతున్న సైబర్ ప్రమాదాలు సైబర్‌సెక్యూరిటీని వ్యాపారాలు, ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ముందంజలోకి తీసుకువచ్చాయి. దీనిలో భాగంగా నేషనల్ సెక్యూరిటీ కోఆర్డినేషన్ సెక్రటరియేట్ (ఎన్ఎస్సీఎస్)తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో కంప్రీహెన్సివ్ సైబర్‌సెక్యూరిటీ సమ్మిట్ నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్ భారతదేశం కనెక్టెడ్ భవిష్యత్తుకు బలమైన సైబర్‌సెక్యూరిటీ వ్యూహాలు రచించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశ్రమ నాయకులు, టెక్నాలజీ వినూత్నకర్తలు, అకడమిక్ నిపుణులను సమకూర్చే కీలక వేదికగా ఉండబోతోంది.

# హెచ్.ఐ.సి.సిలో నేటి నుంచి 'సెలెబ్రిటీ డాండియా నైట్స్'



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ మోడల్స్ ఆధ్వర్యంలో 'సెలెబ్రిటీ డాండియా నైట్స్' 9వ సీజన్ మాదాపూర్ లోని హెచ్ .ఐ.సి.సి లో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2, 2025 వరకు 11 రోజుల పాటు వేడకను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా హెచ్ ఐ. సి . సీ ప్రాంగణంలో శనివారం నాడు జరిగిన మీడియా సమావేశంలో హైదరాబాద్ మోడల్స్ ఫ్యాషన్ డైరెక్టర్ వంశీ పల్లే, ఫెమినా మిస్ ఇండియా ఛత్తీస్ గడ్ స్పందనా పల్లి, వర్ధమాన నటి క్యాతలిన్ గౌడ, రాఘవి మీడియా యం.డి మధు బాబు లు సన్నాహక కార్యక్రమాల సెలెబ్రిటీ డాండియా నైట్స్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో సంప్రదాయం, సంగీతం, గ్లామర్, ఉత్సాహం కలగలిపిన వేడుకలు జరుగనున్నాయని వివరించారు. ఈ సందర్భంగా వంశీ పల్లే మాట్లాడుతూ, "ఈసారి వేడుకలు మరింత వైభవంగా ఉండనున్నాయి. లైవ్ సంగీత బృందాల ప్రదర్శనలు, డీజే గర్బా ట్యూన్స్ ప్రదర్శనలు, సంప్రదాయ ఢోల్ తడ్కా, థీమ్ డెకరేషన్లు, సంప్రదాయ ఆహార వంటల స్టాల్స్ తో పాటు సెలబ్రిటీల సందర్శనలు కూడా ఉంటాయని" అని వివరించారు.

# హెల్త్ కార్డ్స్‌ను ప్రదానం చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం కార్మికులకు నూతన హెల్త్ కార్డ్స్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి కార్మికులకు వ్యక్తి గత భద్రత, తగిన జాగ్రత్తలు తీసుకుంటు భవనాలు నిర్మించాలని సూచనలు చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని శ్రమ శక్తి భవన నిర్మాణం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డిని, ఇతర నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక అధ్యక్షుడు బాలాజీ, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీను, డాకురి అక్కిరెడ్డి, మల్లేష్, గడ్డం సునీల్, నరసింహ, బుల్లెట్ రాజు, ఆగం రెడ్డి, చంద్రయ్య ఇతర నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.